
10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

బుధవారం 27 నవంబర్ 2024 పేజీలు 8



# ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం

## తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి..



ప్రభుత్వ ఛీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి..

- రైతులకు ప్రభుత్వ పథకాలను అందేలా చూడాలి..
- రైతన్నలకు రూ.31 వేలకోట్ల రుణమాఫీ కల్పిస్తుందన్న ప్రభుత్వ చీఫ్ విప్..
- వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు..
- ప్రతి మండల కేంద్రంలోనూ గ్రంథాలయం ఏర్పాటు..
- మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా శ్రీనివాస్ రెడ్డి ప్రమాణస్వీకారం..

-2 లో

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, నవంబర్ 26:** దేశంలో ఎక్కడలేని విధంగా ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిందని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లాలోని కూకట్‌పల్లి, మేడ్చల్ నియోజకవర్గంలో పర్యటించారు.. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా నియమితులైన శ్రీనివాస్ రెడ్డి ప్రమాణస్వీకారంలో మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.. అలాగే మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్, నూతన పాలకమండలి ప్రమాణస్వీకారం కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్, రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శోభారాణి తదితరులతో కలిసి పాల్గొన్నారు..



రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్..







- ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి..
- కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసి వెంటనే ఖాతాలో డబ్బులు వేయాలి..
- కొనుగోలు కేంద్రాల్లో గన్ని సంచులు, ప్యాడి క్లీనర్స్, అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించిన సీఎం..
- ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్‌లో మత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కలెక్టర్‌లు, అదనపు కలెక్టర్‌లు..



వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి..

# ధాన్యం కొనుగోళ్లలో... రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

## డిల్లీనుండి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీడియో సమావేశం..



**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, నవంబర్ 26:** ధాన్యం కొనుగోళ్ళలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి న్యూఢిల్లీ నుండి రాష్ట్రంలోని మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్‌లు, సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోళ్లపై వీడియో సమీక్షా సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, కేంద్రాలలో గన్ని సంచులు, ప్యాడి క్లీనర్స్, అందుబాటులో ఉంచుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి,

-3 లో

# భారత రాజ్యాంగం.. ఎంతో పవిత్రమైనది..



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రతిజ్ఞ చేయిస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

- ప్రతి ఒక్కరూ రాజ్యాంగ నిబంధనలు తప్పకుండా పాటించాలి..
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

-3 లో

# కార్మికుల హక్కులను కాలరాసే..! బిఎంఎస్‌ను నమ్మొద్దు..

- సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎర్ర అశోక్..
- జగద్గిరిగుట్ట సైట్ పైప్‌లైన్ రోడ్డులో నూతనంగా (హెచ్ఐఎంఎస్‌డబ్ల్యు) సీఐటియు జెండా ఆవిష్కరణ
- సీఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ జెండా ఆవిష్కరించారు..
- హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కలెక్షన్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ ఎంప్లాయిస్ యూనియన్.
- యాజమాన్యంతో బిఎంఎస్ చేతులు కలిసి కార్మికుల వెట్టిచాకిరికి కుట్ర పన్నుతున్నట్లు ఆరోపించారు..

-4లో



# ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం..





## తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం వ్యవసాయ అభివృద్ధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి అధిక ప్రధాన్యత ఇస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్,పాలక వర్గం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ భాద్యతలు స్వీకరించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారని అన్నారు. మార్కెట్ కమిటీ పాలక వర్గం రైతుల అభివృద్ధి కోసం పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.. అనంతరం కండ్లకోయలో నూతనంగా నిర్మించిన మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గ్రంధాలయం చైర్మన్ డాక్టర్ రియాజ్, తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బంద్రు శోభా రాణి, కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కొల్లాన్ హనుమంత్ రెడ్డి,రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భూపాతి రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సరిత వెంకటేష్,తెలంగాణ రాష్ట్ర హాజ్ కమిటీ మెంబెర్ మహమ్మద్ ముజీబుద్దీన్,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ బొమ్మలపల్లి నర్సింహా యాదవ్,మేడ్చల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ చైర్మెన్ దీపికా నర్సింహా రెడ్డి, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ మల్లి పావని జంగయ్య యాదవ్,జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్,మేడ్చల్ నియోజకవర్గం మండల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## వరి ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలని ఆదేశాలు..

ప్రస్తుతం ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లో రైతులు పండించిన ఉత్పత్తులను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఈ కొనుగోళ్ళను మరింత వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేటట్లు ప్రభుత్వం చూస్తుందని తెలిపారు. సామాజిక ఉద్యమానికి అభివృద్ధికి చైతన్యానికి గ్రంథాలయాలు ఎంతో తోడ్పడుతాయని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సందర్శించేట్లు అలవర్చుకోవాలని సూచించారు.
గతంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో వికారాబాద్‌లో ఒకే జిల్లా గ్రంథాలయం సంస్థ ఉందని.. ప్రస్తుతం రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలకు సైతం ప్రత్యేక జిల్లా గ్రంథాలయాల సంస్థలను ఏర్పాటు చేసి చైర్మన్, డైరెక్టర్లను నియమించినట్లు చెప్పారు.. రైతులకు మార్కెట్ కమిటీల ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలను ఇప్పించి ఉత్పత్తులను పెంచాలన్నారు.. మూడు జిల్లాలోని జిల్లా గ్రంథాలయ సంస్థల్లో ఉన్న నిధులతో అన్ని మండలాల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేసి పుస్తక పఠనం అలవాటు పెంచాలన్నారు. గతంలో మాదిరిగా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆర్థిక సహాయం నిధులు ఆలస్యం కాకుండా వెంటనే అందేట్లు అధికారులకు ఆదేశిస్తున్నామన్నారు..



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి..

- మొదటి పేజి తరువాయి

రూ. 2.34 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ భవనాన్ని ఆయన ప్రారంభించారు.. అంతకుముందు కూకట్‌పల్లి తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే కృష్ణారావుతో కలిసి 504 మంది మహిళలకు ఐదు కోట్ల పైచిలుకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను చీఫ్ విప్ మహేందర్ రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు..ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ అభివృద్ధి పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్నాయని చెప్పారు.రైతు రుణమాఫీలో భాగంగా రూ. 31 వేలకోట్ల నిధులతో రూ. 2 లక్షల రుణాలను మాఫీ చేసిన్నట్లు చెప్పారు.. సాంకేతిక కారణాలతో పలువురు రైతులకు రుణమాఫీ జరగలేదని, త్వరలోనే అదికూడా పూర్తవుతుందని అధైర్య పడవద్దని హామీ ఇచ్చారు..





# ధాన్యం కొనుగోళ్లలో.. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి..






- మొదటి పేజి తరువాయి

ఎప్పటికప్పుడు రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు పడే విధంగా సంబంధిత జిల్లా కలెక్టర్‌లు
చర్యలు తీసుకోవాలని ఆదేశించారు..సన్న రకంకు బోనస్ డబ్బులు వెంటనే మంజూరు చేయాలన్నారు.. రైతు సదస్సు లోపు రైతులందరికీ వారి వారి ఖాతాలలో ధాన్యం కొనుగోలు డబ్బులు పడేలా ఆర్థిక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై రైతులకు అందిస్తున్న సౌకర్యాల గురించి ప్రజలకు చేరే విధంగా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు.. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆన్‌లైన్ ద్వారా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి, పౌరసరఫరాల కమిషనర్ చౌహన్, తదితరులు పాల్గొని ధాన్యం కొనుగోళ్లపై సూచనలు జారీ చేశారు.. మేడ్చల్‌హామల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లోహజిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు, అదనపు కలెక్టర్‌లు రాధిక గుప్తా విజయేందర్ రెడ్డి జిల్లా అధికారులు పాల్గొన్నారు..

# భారత రాజ్యాంగం.. ఎంతో పవిత్రమైనది..


మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రతిజ్ఞ చేయిస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



## ప్రతి ఒక్కరూ రాజ్యాంగ నిబంధనలు తప్పకుండా పాటించాలి..
## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, నవంబర్ 26:** భారతదేశ రాజ్యాంగం ఎంతో పవిత్రమైందని రాజ్యాంగంలోని నిబంధనలను ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా పాటించాలని రాజ్యాంగాన్ని గౌరవించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు.. మంగళవారం కలెక్టరేట్‌లో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి కారణంగానే భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలిచిందన్నారు. అలాగే వ్యక్తిగత, ప్రజా జీవితాల్లో రాజ్యాంగంలోని అంశాలను విధిగా పాటించాలన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడు జీవించడానికి సమాన హక్కులు కల్పించిందని రాజ్యాంగ సూత్రాల పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం భారత రాజ్యాంగం పట్ల విధేయతతో నడుచుకుంటామని, రాజ్యాంగాన్ని గౌరవిస్తామని అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంల్లో డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ రామ్మెహన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



# కార్మికుల హక్కులను కాలరాసే..! బిఎంఎస్‌ను నమ్మొద్దు..

## సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎర్ర అశోక్..


జెండా ఎగుర వేస్తున్న సీఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్..

- జగద్గిరిగుట్ట సైట్ పైప్‌లైన్ రోడ్డులో నూతనంగా (హెచ్ఐఎంఎస్‌డబ్ల్యు) సీఐటియు జెండా ఆవిష్కరణ
- సీఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ జెండా ఆవిష్కరించారు..
- హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కలెక్షన్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ ఎంప్లాయిస్ యూనియన్.
- యాజమాన్యంతో బిఎంఎస్ చేతులు కలిసి కార్మికుల వెట్టిచాకిరికి కుట్ర పన్నుతున్నట్లు ఆరోపించారు..

### ఏ రంగానికి చెందిన కార్మికులు అయినా.. సీఐటియు ఆదరిస్తుంది..


ఈ పోరాటానికి కార్మిక వర్గం మొత్తం అండగా ఉండాలని దేశంలో కార్మిక వర్గం వీరోచితంగాపోరాడి ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న చట్టాలను కాలరాస్తామంటే ఊరుకునేది లేదని కీలుకాని లక్ష్మణ్ అన్నారు.. జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతం కుత్బుల్లాపూర్ మండల పరిధిలో ఏ రంగానికి సంబంధించిన కార్మికులు ఆపదలో ఉన్నా.. సిఐటియు నాయకత్వం అందుబాటులో ఉండి కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాడిన చరిత్ర సిఐటియు దేనిని అన్నారు. హైదరాబాదులో ఉన్న మొత్తం వేలాది మంది కార్మికులను ఐక్యం చేసి (హెచ్ఐఎంఎస్‌డబ్ల్యులో) యూనియన్ ఏర్పాటును సహించని కొందరు, కార్మికులను మోసం చేసి బిఎంఎస్ పేరుతో కుట్రలు పన్నుతూ, జీతాలు పెంచకుండా అడ్డుపడుతున్నారని అన్నారు. . యాజమాన్యం వెంటనే దిగివచ్చి కార్మికుల అగ్రిమెంటును వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పసుల అంజయ్య. శంకర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఐ.రమేష్, వైస్ ప్రెసిడెంట్ కుమారస్వామి, వెంకటేష్, కాత రమేష్, సిరాజ్, సారయ్య, యాకన్న, ఆంజనేయులు, లలిత, అస్లాం, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.. అనంతరం బిఎంఎస్ యూనియన్ నుండి సిఐటియు సంఘంలో చేరిన 15 మంది కార్మికులకు సిఐటియు కండువా కప్పి ఆహ్వానించారు.

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, నవంబర్ 26:** కార్మికుల పొట్టగొట్టే యజమాన్యంతో కలిసి కార్మిక హక్కులను కాలరాసే బిఎంఎస్‌ను నమ్మొద్దు అంటూ సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్ ఆగ్రహం వ్యక్తం చేశారు.. హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కలెక్షన్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ ఎంప్లాయిస్ యూనియన్, జగద్గిరిగుట్ట సైట్ పైప్‌లైన్ రోడ్డులో నూతనంగా (హెచ్ఐఎంఎస్‌డబ్ల్యు) సిఐటియు జెండాను కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్ ఆవిష్కరించారు.. సందర్భంగా కార్మికులను ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్ మాట్లాడుతూ.. యాజమాన్యం కార్మికులకు చట్ట ప్రకారం రావలసిన వేతనాలు అమలు చేయకుండా కార్మికులను మోసం చేస్తుందని అన్నారు.. అందుకోసం హైదరాబాదులోని 42 సైట్లల్లో (హెచ్ఐఎంఎస్‌డబ్ల్యు) సిఐటియు జెండా ఎగరవేసే కార్యక్రమం ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.. ఇందులో భాగంగానే ఇక్కడ జెండా ఎగరవేశామని అన్నారు.. యజమానులకు తొత్తులుగా వ్యవహరించే బిఎంఎస్ యూనియన్ కొంతమంది కార్మికులను మాయ మాటలు చెప్పి చీల్చే ఏర్పాటుతో..! కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు.. యాజమాన్యంతో బిఎంఎస్ యూనియన్ చేతులు కలిపి..! కార్మికులతో వెట్టిచాకిరి చేయించాలని కుట్ర పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. యాజమాన్యం బిఎంఎస్ యూనియన్ ను పావు గా వాడుకుని కార్మికులకు తీవ్ర అన్యాయం చేయాలని చూస్తుందని, ఈ కుట్రను కార్మికుల్లోకి తీసుకెళ్లి యాజమాన్యం బిఎంఎస్ మోసాలను తెలియపరుస్తామని అన్నారు..

### కార్మికులకు సీఐటియు అండగా ఉంటుంది: కీలుకాని లక్ష్మణ్..

సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కార్మికులకు ఎక్కడ ఎప్పుడు అన్యాయం జరిగిన సిఐటియు ఎర్రజెండా అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కారం చేసిందని అన్నారు. ఆటో భవన నిర్మాణ సెంట్రింగ్ ఆశ మధ్యన భోజనం జిహెచ్ఎంసి కార్మికులకు ఎర్రజెండా అండగా ఉండి ఎన్నో సమస్యలని పరిష్కారం చేసిందన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో మంచి వేతన ఒప్పందాలు చేసి యజమానులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా..! కార్మికుల పక్షాన పోరాడి నిజాయితీగా సమస్యలు పరిష్కారం చూపినట్లు లక్ష్మణ్ పేర్కొన్నారు.. ఒకవైపు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను సమర్థిస్తూన్న బిఎంఎస్..!మరోవైపు కార్మికులకు న్యాయం చేస్తామని చెప్పడం కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా చేసేందుకు కార్మిక చట్టాలు అమలు చేస్తున్నారని విమర్శించారు.. కేంద్రంలో బీజేపీ మోడీ ప్రభుత్వం ఆవిష్కరించిందని..! ఆ విధానాలను వ్యతిరేకిస్తూ సిఐటియు అలుపెరగని పోరాటం చేస్తుందని కీలుకాని లక్ష్మణ్ వివరించారు..





# ఎమ్మెల్యేను కలిసిన.. కుత్బుల్లాపూర్ జర్నలిస్టులు..

## కుత్బుల్లాపూర్ జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు, పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి..

## టియుడబ్ల్యుజే(హెచ్143) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ ఆధ్వర్యంలో..



**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, నవంబర్ 26:**జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యేను మర్యాదపూ ర్వకంగా కలిసిన కుత్బుల్లాపూర్ జర్నలిస్టులు.. టియుడబ్ల్యుజే(హెచ్143) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కే.పీ.వివేకానందను కలిసి సమస్యలు విన్నవించినట్లు మారుతీ సాగర్ తెలిపారు.. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గం సభ్యులు శివాజీ, కుత్బుల్లాపూర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సుధీర్ మంకాల, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు జనార్దన్ రెడ్డి సీనియర్ రిపోర్టర్లు మాధవరెడ్డి, సంతోష్,రమేష్, గణేష్ రెడ్డి, రాజిరెడ్డి,కళ్యాణ్ పాల్గొన్నారు..

# హరీశ్ రావును కలిసిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

- హరీశ్ రావు నివాసానికి వెళ్లిన బీఆర్ నాయుడు
- నాయుడుని శాలువాతో సత్కరించిన హరీశ్ రావు
- సిద్దిపేటలో టీటీడీ ఆలయ పనులను ప్రారంభించాలని విన్నపం



**హైదరాబాద్ పెన్ పవర్:**తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఛైర్మన్‌గా బాధ్యతలను స్వీకరించిన బీఆర్ నాయుడు కీలక నేతలను కలుస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లతో ఆయన మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. తాజాగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావును ఆయన కలిశారు. హరీశ్ రావు నివాసానికి వెళ్లిన బీఆర్ నాయుడు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయుడికి హరీశ్ రావు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. బీఆర్ నాయుడుకి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ... శ్రీవారికి సేవ చేసే భాగ్యం బీఆర్ నాయుడుకి లభించడం అదృష్టమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను పరిగణనలోకి తీసుకోవాలని బీఆర్ నాయుడిని కోరారు. సిద్దిపేటలో టీటీడీ ఆలయ పనులను త్వరగా ప్రారంభించాలని విన్నవించారు.

బీఆర్ నాయుడు మాట్లాడుతూ... ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించి తెలంగాణ నేతల సిఫారసు లేఖలపై సానుకూల నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సిద్దిపేట, కరీంనగర్ లలో టీటీడీ ఆలయ పనులపై బోర్డులో చర్చిస్తామని తెలిపారు.

# ఢిల్లీలో ప్రియాంకగాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:**సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో బిజిబిజీగా గడుపుతున్నారు. నవంబర్ 26న ఢిల్లీలో ప్రియాంక గాంధీని కలిశారు రేవంత్, భట్టి విక్రమార్క. వయనాడ్ లో ఎంపీగా గెలిచిన ప్రియాంకకు అభినందనలు తెలిపారు. కాసేపట్లో పలువురు కేంద్రమంత్రులను కలవనున్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, విభజన సమస్యలపై చర్చించనున్నారు రేవంత్. అలాగే ఢిల్లీ ఏఐసీసీ పెద్దలను కలవనున్నారు రేవంత్. ప్రజాపాలన విజయోత్సవాలకు కాంగ్రెస్ పెద్దలను సీఎం ఆహ్వానించనున్నారు. ప్రధానంగా డిసెంబర్ 9న సెక్రటేరియెట్ ప్రాంగణంలో లక్ష మందితో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ చేపట్టనున్నారు. దీనికోసం సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గేను సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా ఆహ్వానించనున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ గత కొన్ని నెలలుగా వాయిదా పడుతూ వస్తుంది. ఇటీవల సీఎం ఢిల్లీ పర్యటనలో మహారాష్ట్ర, జార ండ్ ఎన్నికల తర్వాత కేబినెట్ విస్తరణపై నిర్ణయం తీసుకుందామని ఆయనకు, రాష్ట్ర ఇతర ముఖ్యనేతలకు ఏఐసీసీ తెలిపింది. మంత్రివర్గ విస్తరణపై కూడా తాజాగా హైకమాండ్‌తో చర్చించే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

## ఘట్కేసర్ కరెంట్ ఆఫీసులో ఏసీబీ రైడ్స్.. అడ్డంగా బుక్కైన ఏఈ, లైన్ మెన్



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రవ్యాప్తంగా అవినీతి అధికారులపై యాంటి కరప్షన్ బ్యూరో (ఏసీబీ) ఉక్కు మోపుతోంది. ప్రజల అవసరాలను ఆసరా చేసుకుని ప్రభుత్వ అధికారులు లంచం తీసుకుంటున్నట్లు సమాచారం వస్తే వెంటనే అక్కడి వాలిపోయి.. అవినీతి అధికారుల భరతం పడుతోంది ఏసీబీ. ఈ క్రమంలోనే 2024, నవంబర్ 26వ తేదీన మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ కరెంట్ ఆఫీసులో ఏసీబీ అధికారులు ఆకస్మిక రైడ్స్ చేశారు. ఓ వ్యక్తి నుండి రూ.15 వేలు లంచం తీసుకుంటుండగా కరెంటు ఏఈ బలరాం నాయక్, లైన్ మెన్ హేమంత్ నాయక్ ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. బాధితుడి నుండి ఎందుకు లంచం డిమాండ్ చేశారు.. ఎంత డిమాండ్ చేశారా అన్నది తెలియాల్సి ఉంది. ప్రస్తుతం ఘట్కేసర్ కరెంట్ ఆఫీసులో ఏసీబీ అధికారులు సోదాలు చేస్తోన్నట్లు తెలుస్తోంది. కాగా, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జన గణనలోనూ కులాల లెక్కలు తీయాలి: సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్



**హైదరాబాద్ పెన్ పవర్:** అన్ని వర్గాలకు సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని, రాహుల్ గాంధీ నాయకత్వంలో అందరికి సామాజిక న్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జాతీయ రాజ్యాంగ దినోత్సవం (నవంబర్ 26) పురస్కరించుకుని దేశ రాజధాని ఢిల్లీలో ఏఐసీసీ ఆధ్వర్యంలో సంవిధాన్ రక్షక్ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితర కీలక నేతలు హాజరయ్యారు. ఈ సందర్భం సీఎం రేవంత్ మాట్లాడుతూ.. దేశంలో రాజ్యాంగ పవిత్రతను కాపాడింది కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. గాంధీ పరివార్ రాజ్యాంగాన్ని కాపాడే ప్రయత్నం చేస్తుంటే.. మోడీ పరివార్ రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేస్తోందని ఫైర్ అయ్యారు. రాజ్యాంగ పరిరక్షణలో రాహుల్ గాంధీ వెంట దేశ ప్రజలంతా ఉన్నారన్నారు. ప్రతి ఒక్క వర్గానికి కాంగ్రెస్ పార్టీ న్యాయం చేసిందని.. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు కాపాడింది కాంగ్రెస్సేనని వ్యాఖ్యానించారు. కుల గణనతోనే ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయని.. ఇందుకోసమే దేశవ్యాప్తంగా కుల గుణన కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని తెలిపారు. దేశంలో సామాజిక న్యాయాన్ని అందించింది ఒక్క కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట ప్రకారమే తెలంగాణలో కుల గణన చేపట్టామని.. కుల గణన సర్వే ఇప్పటి వరకు 92 శాతం పూర్తి అయ్యిందని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జన గణన సర్వేలోనూ కులాల లెక్కలు తీయాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

# మెట్రో రైలు మొదటి దశ సమయంలో నా దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు: ఎన్వీఎస్ రెడ్డి

- దిష్టిబొమ్మలు దగ్ధం చేసిన వాళ్లే పూలదండలతో సత్కరిస్తున్నారని వ్యాఖ్య
- మెట్రో రైలు ఏడేళ్లు పూర్తి చేసుకుందన్న ఎన్వీఎస్ రెడ్డి
- కారిడార్లను విమానాశ్రయానికి కలిపేలా ప్రతిపాదనలు చేశామన్న ఎండీ



**హైదరాబాద్ పెన్ పవర్:** మెట్రో రైలు మొదటి దశ నిర్మాణం సమయంలో తన దిష్టిబొమ్మలు దగ్ధం చేశారని, నాడు అలా చేసిన వాళ్లే నేడు పూలదండలతో సత్కరిస్తున్నారని హైదరాబాద్ మెట్రో రైల్ (హెచ్ఎంఆర్) ఎండీ ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. నగరంలో మెట్రో రైలు ఏడేళ్లు పూర్తి చేసుకుందని, ఇది హైదరాబాద్‌తో పాటు తెలంగాణకు గర్వకారణమన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో హైదరాబాద్ మెట్రో రైలు విజయవంతంగా నడుస్తోందన్నారు. ముంబై, చెన్నైలో లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసి మెట్రో రైలును విస్తరిస్తున్నట్లు చెప్పారు. మన నగరంలో విస్తరణ లేకపోవడం వల్ల మూడో స్థానంలో ఉన్నట్లు చెప్పారు. ప్రస్తుతం విస్తరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సుదీర్ఘంగా చర్చించానన్నారు. మొత్తం మూడు కారిడార్లు విమానాశ్రయానికి కలిపేలా రెండో దశ ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. రెండో దశలో ఆరు కారిడార్లతో 116.4 కిలోమీటర్లు ప్లాన్ చేశామన్నారు. ప్రస్తుతం ఐదు కారిడార్లకు డీపీఆర్‌లు సిద్ధం చేసి పంపించామన్నారు. మేడ్చల్ వైపు కారిడార్ కోసం డిమాండ్లు వస్తున్నాయన్నారు. మెట్రో రైలు కోసం కేంద్ర ప్రభుత్వం కొన్ని నిబంధనలు పెట్టిందన్నారు. రెండో దశ పూర్తయితే మరింత పురోగతి సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

- సీఎం అవగాహనారాహిత్యంతో మాట్లాడితే ఎలా అని ప్రశ్న
- అదానీకి కేంద్రం ఇచ్చిన ప్రాజెక్టులను తమకు ఆపాదిస్తున్నారని ఆగ్రహం
- చిట్టినాయుడి చిప్ దొబ్బినట్లుగా ఉందని ఎద్దేవా





**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అదానీకి తాము కొన్ని ప్రాజెక్టులు కట్టబెట్టినట్లు ముఖ్యమంత్రి అవాస్తవాలు చెప్పారన్నారు. సీఎం అవగాహనారాహిత్యంతో మాట్లాడితే ఎలా? అని ప్రశ్నించారు. అదానీ కొన్ని ప్రతిపాదనలను తమ ముందుకు తీసుకువస్తే నాటి సీఎం కేసీఆర్ తిరస్కరించారన్నారు. అదానీకి తాము రెడ్ సిగ్నల్ చూపిస్తే... రేవంత్ రెడ్డి మాత్రం రెడ్ కార్పెట్ వేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి నిన్నటి ప్రెస్ మీట్ అంతా నిరాశ, నిస్పృహతో కనిపించిందని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీతో తిట్లు పడిన తర్వాత వెనక్కి తగ్గాల్సి వస్తుందన్న బాధతో తనను కూడా ఇష్టమొచ్చినట్లు తిట్టాడన్నారు. రేవంత్ రెడ్డికి ఆయన అనుకున్న ముఖ్యమంత్రి పదవి వచ్చిందని, ఇక కావాల్సినంత దోపీడి జరుగుతోందన్నారు. అయినప్పటికీ తమను ఎందుకు తిడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. నిన్న ఆయన మాట్లాడిన మాటలు విన్న తర్వాత చిట్టినాయుడి చిప్ దొబ్బినట్లుగా అనిపించిందన్నారు. జాతీయ ప్రాజెక్టులను తాము అదానీకి ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజలను తక్కువ అంచనా వేస్తూ... వాళ్లను తప్పుదోవ పట్టించే ప్రయత్నంలో భాగంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి చెప్పిన మాటలను ఎవరూ విశ్వసించడం లేదన్నారు. రక్షణ శాఖ ఇచ్చిన ప్రాజెక్టులను తమకు ఆపాదిస్తున్నారని... మరి రాజ్‌నాథ్ సింగ్ ఏం చేస్తున్నట్లు అని చురక అంటించారు. కేంద్రం ఇచ్చిన ప్రాజెక్టులను తాము ఇచ్చినట్లుగా చెప్పడం ఏమిటన్నారు. చిట్టినాయుడు ఓ మూరు డు అని... ఆయన ఎవరు చెప్పినా వినరని ఎద్దేవా చేశారు. తమ హయాంలో మైక్రోసాఫ్ట్ నుంచి పెట్టుబడులు తీసుకువచ్చామన్నారు. మైక్రోసాఫ్ట్ డేటా సెంటర్‌ను తాము తీసుకువస్తే అదానీ డేటా సెంటర్ అని సీఎం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సబ్జెక్ట్ తెలియకుండా ఏది పడితే అది మాట్లాడితే తెలంగాణ గౌరవం తగ్గుతుందన్నారు. తానేదో అదానీని కలిశానని రేవంత్ రెడ్డి ఫొటో రిలీజ్ చేశారని, తాను దావోస్‌లో ఆయనను కలిశానని, సోషల్ మీడియాలో కూడా పోస్ట్ చేశానని గుర్తు చేశారు. కానీ రేవంత్ రెడ్డిలా ఇంటికి పిలిపించుకొని నాలుగు గంటలు రహస్యంగా మాట్లాడలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డిలా కాళ్లు పట్టుకొనే పనులు తాము చేయలేదన్నారు. కొండారెడ్డిపల్లిలో రేవంత్ రెడ్డి గెలుపు కోసం పని చేసిన మాజీ సర్పంచ్ ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. రేవంత్ రెడ్డి ఓ శాడిస్ట్ సీఎం అని విమర్శించారు.

# ఒక్క వాట్సాప్ కాల్..నెలరోజులుగా డిజిటల్ అరెస్ట్.. రూ.4కోట్లు కొట్టేశాడు



**హైదరాబాద్ పెన్ పవర్:**ఒకే ఒక్క వాట్సాప్ కాల్..ఐపీఎస్ ఆఫీసర్లమం టూ వృద్ధురాలికి బెదిరింపులు..మీ పేరున థైవాన్ నుంచి ఓ కొరియర్ వచ్చింది. అందులో డ్రగ్స్ ఉన్నాయి. నీవు జైలు వెళ్లక తప్పదంటూ రోజుల తరబడి మానసికంగా టార్చర్.. భయపడిపోయిన ముసలామె ఖాతాలను ఫ్రాడ్ స్టర్లు కొల్లగొట్టారు.. ఏకంగా కోట్లు దోచుకున్న ఘటన సౌత్ ముంబైలో జరిగింది. ఆ వృద్ధురాలు పోలీసులను ఆశ్రయించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. సౌత్ ముంబైలో నివాసముంటున్న వృద్ధ దంపతులు రిటైర్డ్ అయి ఇంట్లోనే విశ్రాంతి తీసుకుం టున్నారు. ఓ రోజు ఉదయాన్నే వారికి గుర్తు తెలియని నంబర్ నుంచి వాట్సాల్ కాల్ వచ్చింది..ఐపీఎస్ ఆఫీసర్లుగా పరిచయం చేసుకున్న స్కామర్లు.. తైవాన్ నుంచి మీకో పార్సిల్ వచ్చింది.. అందులో5 పాస్ పోర్టులు, %వీణహీూ% డ్రగ్స్ ఉన్నాయి. అవన్నీ సీజ్ చేశాం. మీరు నేరం చేశారు. ఇక జైలుకు వెళ్లక తప్పదు అని బెదిరించారు. అయితే ఇదంతా పట్టించుకోలేదు ఓల్డ్ పెయిర్..ఇక అక్కడ నుంచి స్టార్టయింది వారికి టార్చర్..మేం ఐపీఎస్ ఆఫీసర్లమని చెప్పినా పట్టించుకోవడంలేదు. మీ ఆధార్ కార్డుతో వివరాలు దీనికోసం ఉపయోగించ బడ్డాయి. మిమ్మల్ని ముంబై పోలీసులు విచారించాల్సి ఉంది అని బెదిరించారు. అంతేకాదు కాల్ ను ఓ ఫేక్ పోలీస్ ఆఫీసర్ నంబర్ కు కనెక్ట్ చేశారు. మీ ఆధార్ నంబర్ ఓ మనీలాండరింగ్ కేసులో కూడా వినియోగించబడింది. మీరు చాలా కేసుల్లో ఉన్నారు..మిమ్మల్ని విచారించాలి..స్కైప్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకొని మాట్లాడాలని మరింత బెదిరింపులకు గురి చేశారు. కాల్ కనెక్ట్ చేసినా.. ఎవరికైనా చెప్పినా మీరు అరెస్ట్ కాక తప్పదని చెప్పారు. ఇలా ఆ ముసలామెను మభ్యపెట్టి, భయపెట్టి వారి దారిలోకి తెచ్చుకొని దఫాలుగా 3.80కోట్ల రూపాయలు వారి అకౌంట్లకు బదిలి చేయించుకున్నా రు. మోసపోయానని తెలుసుకున్న ముసలామె..తన కూతురికి విషయం చెప్పి బాధపడింది.. దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయడంలో విషయం వెలుగులోకి వచ్చింది. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు..ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్ కేసులు బాగా పెరిగిపోయాయి..పెద్ద పెద్ద నగరాల్లో ఇలాంటి కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి.. ఇందుకు ఈ కేసు ఓ ఉదాహరణ..డ్రగ్స్ పార్సిల్ వచ్చింది..మనీ లాండరింగ్ కేసులో మీరు నిందితులు అంటూ పోలీసుల పేరుతో భయపెట్టి ఫ్రాడ్ స్టర్లు మోసాలకు పాల్పడు తున్నారు.. ఇలాంటి కాల్స్ పై జాగ్రత్త ఉండాలని చెపుతున్నారు పోలీసులు.

# సంబాల్ హింసాత్మక ఘటన ఎఫ్ఐఆర్..అతనే గుంపును రెచ్చగొట్టాడు



**హైదరాబాద్ పెన్ పవర్:**యూపీలోని సంబాల్ హింసాత్మక ఘటనకు సంబంధించి కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈఘటన వెనక సమాజ్ వాదీ పార్టీ ఎంపీ జియా ఉర్ రెహ్మాన్, అతని కొడుకు సోహిల్ ఇక్బాల్ తోపాటు 800 మంది ఉన్నట్లు పోలీసులు ఎఫ్ ఐఆర్ లో తెలిపారు. మసీదు సర్వే సమయంలో రెహ్మాన్, అతని కొడుకు రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారని హింసకు పురిగొల్పారని పేర్కొన్నారు. హింస జరగడానికి రెండు రోజుల ముందు రెహ్మాన్ నమాజ్ కోసం మసీదుకు వెళ్లి రెచ్చగొట్టే ప్రకటనలు చేశాడని ఎఫ్ఐఆర్ పేర్కొంది. సంఘటన జరిగిన రోజు .. సోహైల్ ఇక్బాల్, మరికొంతమంది గుంపును రెచ్చగొట్టారని ఎఫ్ ఐఆర్ పేర్కొన్నారు.

మసీదు సర్వేకు అడ్డురావొద్దని అధికారులు, పోలీసులు గుంపు ను కోరినా వినలేదని.. నినాదాలు చేస్తూ రాళ్లు రువ్వారని, పోలీస్ వాహనాలను ధ్వంసం చేశారని ఎఫ్ ఐఆర్ లో తెలిపారు. గుంపు దాడుల్లో అనేక దుకాణాలకు నిప్పు పెట్టారు, గుర్తు తెలియని షూటర్ హత్య చేయాలనే ఉద్దేశ్యంతో సర్కిల్ ఆఫీసర్ అనుజ్ కుమార్ చౌదరిపై కాల్పులు జరిపాడు. అధికారి కుడి కాలికి బుల్లెట్ గాయమైందని పేర్కొన్నారు.

ఈ ఘటనలో ఇప్పటికే కొంతమందిని గుర్తించి అరెస్ట్ చేశామని పోలీసులు తెలిపారు. నేరస్తులను గుర్తించేందుకు డ్రోన్ ఫుటేజీలు, సీసీటీవీ కెమెరాలను ఉపయోగిస్తున్నామని, కఠినమైన నేషనల్ సెక్యూరిటీ యాక్టు కింద చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

**ఎందుకీ అల్లర్లు..**

సంబాల్ ప్రాంతంలో ఉన్న షాహి జామా మసీదు మొఘల్-యుగం నాటిది..ఇది హిందూ దేవాలయం

ఉన్న స్థలంలో నిర్మించబడిందని కొందరు కోర్టులో పిటిషన్లు వేశారు. దీంతో ఈ మసీదు న్యాయ పోరాటం, అల్లర్లకు కేంద్రంగా నిలిచింది. కోర్టు మసీదు సర్వేకు ఆదేశించింది. ఆదివారం (నవంబర్ 24) మసీదును సర్వే చేస్తుండగా ఓ వర్గం వారు అడ్డుకోవడంతో హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. పోలీసుల కాల్పుల్లో నలుగురు చనిపోయారు.

## పట్నం నరేందర్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ




**హైదరాబాద్ పెన్ పవర్:**లగచర్ల ఘటనలో అరెస్టైన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మరో కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈరోజు తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. గత నెల బొంరాస్‌పేట పోలీసులు కేసు నమోదు చేసినట్లు పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేసే అవకాశముందని, కాబట్టి ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరారు. ఈ కేసుకు సంబంధించి ప్రభుత్వం తరఫు న్యాయవాది కూడా వాదనలు వినిపించారు. బొంరాస్‌పేట పోలీసులు నమోదు చేసిన కేసులో పట్నం నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేయడం లేదని వెల్లడించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి విచారణను వచ్చే నెల 5వ తేదీకి వాయిదా వేసింది.

## మాగనూర్ పాఠశాలలో మరోసారి ఫుడ్ పాయిజన్.. 20 మందికి అస్వస్థత



**హైదరాబాద్ పెన్ పవర్:**నారాయణపేట జిల్లా మాగనూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరోసారి ఫుడ్ పాయిజన్ ఘటన కలకలం రేపింది. 2024, నవంబర్ 26వ తేదీన స్కూల్లో మధ్యాహ్న భోజనం చేసిన విద్యార్థులు అస్వస్థతకు గురి అయ్యారు. కలుషిత ఆహారం తిని 30 మంది విద్యార్థులు వాంతులు, తల నొప్పి, కడుపు నొప్పితో బాధపడ్డారు. వెంటనే అప్రమత్తమైన పాఠశాల సిబ్బంది అస్వస్థతకు గురి అయిన విద్యార్థులను మక్తల్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థుల పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు సమాచారం. వారం వ్యవధిలోనే ఇదే మాగనూరు స్కూల్ లో రెండోసారి ఫుడ్ పాయిజన్ కావడం గమనార్హం. 2024 నవంబర్ 20వ తేదీన కూడా మాగనూర్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయి దాదాపు 100 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే.

ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. చర్యలకు ఉపక్రమించారు. మండల విద్యాధికారి, జిల్లా విద్యాధికారితో పాటు పలువురుని సస్పెండ్ చేసి.. మరికొందరికి షోకాజ్ నోటీసులు ఇచ్చారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారు చేసే ఏజెన్సీ కాంట్రాక్ట్ ను రద్దు చేశారు. ఇదిలా ఉండగానే అదే మాగనూర్ పాఠశాలలో మరోసారి ఫుడ్ పాయిజన్ కావడం కలకలం రేపుతోంది.

# మీకు పాన్ కార్డ్ ఉందా..? ఈ విషయం తెలిస్తే పండగ చేస్కుంటరేమో..!

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుతం ఉన్నా పాన్ అకౌంటర్ నంబర్ విధానంలో మార్పులుచేర్పులకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పాన్ 2.0 ప్రాజెక్టుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. పన్ను చెల్లింపు సేవలను ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని మరింత సులభతరం చేసేందుకు ఈ ప్రాజెక్టుకు కేంద్ర కేబినెట్ నిధులు కేటాయించింది.

పాన్ 2.0 ప్రాజెక్టుకు కేంద్రం రూ.1,435 కోట్ల బడ్జెట్ కేటాయించింది. ఇన్‌కం ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ ప్రస్తుతం వినియోగిస్తున్న టెక్నాలజీని పూర్తిగా అప్ డేట్‌చేసి పన్ను చెల్లింపుదారులకు మరింత చేరువగా సేవలను తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ పాన్ 2.0 ప్రాజెక్టుకు కేంద్రం సిద్ధమైంది.

**పాన్ 2.0 ప్రత్యేకతలు:**

పాన్ 2.0 ప్రాజెక్టులో భాగంగా ఇకపై ఇష్యూ చేయబోయే పాన్ కార్డులు ఎంబెడెడ్ క్యూఆర్ కోడ్‌తో వస్తాయి. పాన్ కార్డు యూజర్లకు ఈ క్యూఆర్ కోడ్ మెరుగైన సేవలు పొందడానికి ఉపయోగపడుతుంది.




ప్రభుత్వం అందించే పలు సేవల్లో ప్రస్తుతం డిజిటల్ ఫార్మాట్ ద్వారా అప్లై చేసేందుకు, అర్హత పొందేందుకు, లబ్ది పొందేందుకు ఈ పాన్ కార్డు 2.0 ఉపయోగపడుతుంది.

ఎకో ఫ్రెండ్లీ, సెక్యూర్, ఫాస్ట్‌గా పాన్ సేవలను అందించడంపై ఈ పాన్ 2.0 ప్రాజెక్టు ఫోకస్ పెట్టింది.

**పాన్ 2.0 కార్డు తీసుకుంటే లాభాలేంటి..?**

ట్యాక్స్ పేయర్ రిజిస్ట్రేషన్ సేవలు త్వరితగతిన, యూజర్ ఫ్రెండ్లీగా పొందొచ్చు.

ఎలాంటి అదనపు రుసుము చెల్లించాల్సిన అవసరం లేకుండా ప్రస్తుతం ఉన్న పాన్ కార్డు యూజర్లు కూడా పాన్ 2.0కి అప్ గ్రేడ్ అవ్వొచ్చు.

పాన్ 2.0 కార్డ్ పొందడం కోసం మళ్లీ కొత్త పాన్ కార్డ్ కోసం అప్లై చేయాల్సిన అవసరం లేదు.

క్యూఆర్ కోడ్‌తో కూడిన పాన్ కార్డును యూజర్లు పొందొచ్చు.

ప్రస్తుతం మన దేశంలో 78 కోట్ల పాన్ కార్డులను ప్రభుత్వం జారీ చేసింది. ఇందులో దాదాపు 98 శాతం వ్యక్తిగతమైనవే.

# బంగ్లాదేశ్ దేశంలో.. మన ఇస్కాన్ గురువు కృష్ణదాస్ ప్రభు అరెస్ట్

**హైదరాబాద్ పెన్ పవర్:**బంగ్లాదేశ్ లో ఇస్కాన్ సంస్థ ఆధ్యాత్మిక గురువు కృష్ణదాస్ ప్రభు (చిన్మయ్ కృష్ణదాస్ బ్రహ్మచారి) అరెస్టుపై భారత్ ఆగ్రహం వ్యక్తం చేసింది. కృష్ణదాస్ ప్రభు అరెస్టు ను తీవ్రంగా ఖండించింది. బంగ్లాదేశ్ లో హిందువుల రక్షణపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసింది. బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దౌర్జన్యాలపై శాంతియుత నిరసనలు తెలుపుతున్న ఆధ్యాత్మిక గురువు కృష్ణదాస్ ప్రభువును సోమవారం ( నవంబర్ 25)న బంగ్లాదేశ్ డిటెక్టివ్ బ్రాంచ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో కృష్ణదాస్ ప్రభువుకు బెయిల్ నిరాకరించింది అక్కడి ప్రభుత్వం. కృష్ణ దాస్ ప్రభువు అరెస్ట్, బెయిల్ నిరాకరణపై భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.బంగ్లాదేశ్ లో హిందువుల భద్రతపై వెంటనే వివరణ ఇవ్వాలని అధికారులను కోరింది. శాంతియుతంగా తమ భావ ప్రకటన స్వేచ్ఛను వినియోగించుకునే హక్కు ను కాలరాస్తున్నరని అభ్యంతరం వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్ లో హిందువులు, ఇతర మైనార్టీలపై దాడులు తీవ్రతరం అయ్యాయి. ఇండ్లు, దుకాణాలు దహనం చేయడం, దొంగతనం, విధ్వంసం, దేవతలను అవమానించడం వంటి దుశ్చర్యలు జరుగుతున్నాయి.. వీటిపై బంగ్లా ప్రభుత్వం స్పష్ట త ఇవ్వాలని ఎంఈఏ కోరింది.మరోవైపు కృష్ణదాస్ ప్రభు విడుదల కోసం అక్కడి ఇస్కాన్ సంస్థ సభ్యులు ఆందోళనకు దిగారు. కృష్ణదాస్ ప్రభును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై దాడులు జరగడం మంత్రిత్వ శాఖ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.







## మంథని హాస్టల్ లో నగ్న పూజల కలకలం

**హైదరాబాద్ పెన్ పవర్:**మంథని బాలికల వసతీ గృహంలో నగ్న పూజల ప్రయత్నం కలకలం రేపింది. మహిళా వంట మనిషి హాస్టల్లో ఉంటున్న ఓ బాలికకు డబ్బు ఆశ చూపి నగ్న పూజలకు ప్రయత్నం చేసింది. బాలిక భయంతో హాస్టల్ నుంచి తప్పించుకుని తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చింది. దాంతో బాలిక బంధువులు, తల్లిదండ్రులు హాస్టల్ కు చేరుకోని వంట మనిషిని నిలదీసారు. వాగ్వివాదంతో హాస్టల్ వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోలీసుల జోక్యంతో అందోళన సద్దుమణిగింది. ఆడపిల్లలను ప్రలోభ పెట్టే మహిళపై కేసు నమోదు చేసారు. ఆమెను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## అన్నం అధ్వాన్నంగా వుందని విద్యార్థుల అందోళన

**హైదరాబాద్ పెన్ పవర్:**కరీంనగర్ ఓల్డ్ హైస్కూల్ లో నాణ్యతలేని మధ్యాహ్న భోజనం పెట్టడం బయటపడింది. మాడిపోయి, మెత్తగా మద్దైన అన్నం పెట్టడంతో విద్యార్థుల డస్ట్ బిన్ లో పడేసి ఆందోళనకు దిగారు. మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని విద్యార్థులు ఆరోపించారు. గడక లాంటి అన్నం, నీళ్ల చారు పెడుతున్నారని అన్నారు. పిల్లలకు పెట్టే భోజనం కుక్కలు కూడా తినవని పేరెంట్స్ ఆందోళనకు దిగారు. కొత్త బియ్యం కావడంతోనే అన్నంగడ్డలా అయి మాడిపోతుందని హెడ్ మాస్టర్ అంటున్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్ళి బియ్యం చేంజ్ చేస్తామని వెల్లడించిన హెడ్మాస్టర్ వెల్లడించారు.

## వామపక్షాల అందోళన

**హైదరాబాద్ పెన్ పవర్:**కరీంనగర్ లో కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ వామపక్ష కార్మిక సంఘాలు ఆందోళనకు దిగాయి. కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధానికి యత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులకు వామపక్ష పార్టీల నాయకులకు మధ్య తోపులాట జరిగింది. దిష్టిబొమ్మ చినిగిపోయింది. దాంతో పోలీసుల తీరుపై వామపక్ష పార్టీల నేతలు మండిపడ్డారు. కార్మికుల రైతుల హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని . వామపక్ష పార్టీల నేతలు అన్నారు

## మెరుపు ధర్నా

**హైదరాబాద్ పెన్ పవర్:** దిలావర్పూర్ మండల జాతీయ రహదారిపై దిలావర్పూర్ గ్రామస్తుల మూకుమ్మడి గా రహదారి రాస్తారోకో చేసి రోడ్డు దిబ్బంధం చేసారు. మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దు చేయాలని నినాదాలు చేసారు. గత కొన్ని రోజులుగా దిలాల్పూర్, గుండంపల్లి గ్రామాల ప్రజలు ధర్నాలు చేస్తున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు.

## రెండు లారీల ఢీ? లారీ దగ్ధం

**హైదరాబాద్ పెన్ పవర్:** కోదాడ మండలం, దొరకుంట వద్ద జాతీయ రహదారిపై తెల్లవారుజామున సిమెంటు లారీ దగ్ధం అయింది. ఆగి ఉన్న లారీని వెనుక నుండి మరో లారీ ఢీకొట్టింది. కోదాడ నుండి విజయవాడ వైపుకు వెళ్తుండగా ఘటన జరిగింది. షార్ట్ సర్క్యూట్ తో లారీలో మంటలు చెలరేగాయి. నాగార్జున సిమెంట్ ఫ్యాక్టరీ నుండి కొండపల్లి వెళ్తున్నట్లుగా గుర్తించారు.

## పత్తి ట్రాక్టర్ బోల్తా?

**హైదరాబాద్ పెన్ పవర్:** ఖమ్మం నగరంలోని నడిబొడ్డులో ఇల్లందు క్రాస్ రోడ్ లో కామేపల్లి నుంచి వ్యవసాయ మార్కెట్ కు పత్తిలోడుతో వస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ అతివేగముగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వస్తున్న ట్రాక్టర్ పల్టీ కొట్టింది. పల్టీ కొట్టిన సమయంలో ఎప్పుడూ రద్దీగా ఉండే ఇల్లందు క్రాస్ రోడ్ పరిసరాల ప్రాంతంలో ఎవరు లేకపోవటం వల్ల ప్రాణ నష్టం జరగలేదు. ఇలా ప్రమాదాలు జరగటానికి లైసెన్స్ లేని పిల్లలకు ట్రాక్టర్లు ఇచ్చి పంపించడం వల్ల జరిగింది. యజమానిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.